VISALAANDHRA Phone No. 5201 ఉదయం ★★ Regd No. H. 203

విశాలాంధ్ర

విశాలాంధ్ర
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44–00	....	రు. 58–00
6 నెలంకు	2–00	....	29–00
3 నెలంకు	1–25	....	14–50
నెలకు	3–75	....	5–00

సంపుటి 20 సంచిక 47 | విజయవాడ 25-5-1970 సోమవారం | 6 పేజీలు 12 పై.

తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షులుగా స్వామినాథన్

తిరుచునాపల్లి, మే 24

తమిళనాడ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులుగా శ్రీ ఆర్. వి. స్వామినాథన్ ఏకగ్రీవంగా నేడు ఎన్నికయ్యారు.

వేళాఖలో తుపాను హెచ్చరిక రాడార్ కేంద్రానికి ప్రారంభోత్సవం

ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయక చర్యలకై కేంద్రసంస్థ ఏర్పరుస్తున్నట్లు కేంద్రమంత్రి మహీషి వెల్లడి

వేళాఖలపట్నం, మే 24

తుపాను ప్రమాదాన్ని హెచ్చరించే తొలి రాడార్ కేంద్రానికి కేంద్ర వినోదయాత్రల, పౌరవిమానయాన డిప్యూటీ మంత్రి డాక్టర్ సరోజనీ మహీషి నేడిక్కడ ప్రారంభోత్సవం చేశారు.

తుపానులు, భారీవరదలు, పెనుగాలులు, భూకంపాలు తదితర అన్ని రకాల ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయం చేయడానికి ఒక కేంద్ర సంస్థను త్వరలో ఏర్పాటు చేయబోతున్నట్లు శ్రీమతి సరోజినీ మహీషి ఈ సందర్భంగా మాట్లాడుతూ వెల్లడించారు.

నిన్న సాయంత్రం జరగవలసిన ఈ ప్రారంభోత్సవం కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ గోవిందమీనన్ మృతివలన నేటికి వాయిదా పడింది.

దేశంలో ప్రప్రథమంగా ఏర్పాటు చేయబడిన ఈ రాడార్ కేంద్రం ఇక్కడ డాల్ఫిన్స్ నోస్ కొండపై ఏర్పాటుచేయబడింది.

తుపానుబాధితుల సహాయక కమిటీ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో సహాయక చర్యలను రూపొందిస్తున్నదని, పొడవైన తీర ప్రాంతంవున్న అన్ని రాష్ట్రాలకు యీ సౌకర్యం విస్తరింపబడుతుందని శ్రీమతి మహీషి చెప్పారు.

తరచు తుపానులకు గురౌతూ తొలి రాడార్ కేంద్రాన్ని పొందిన ఆంధ్రప్రదేశ్, ఈ ముఖ్యమైన సౌకర్యాన్ని ఉపయోగించుకోవటంలో మిగతా దేశానికి మార్గం చూపగలదని ఆమె అన్నారు.

తుపాను హెచ్చరికముందుగానే తెలియడం వలన, తుపాను సందర్భంలో ప్రజల బాధలు నివారించడానికి, అస్తవ్యస్తం తగ్గించడానికి సహాయ పనులుతుందన్నారు. అంతేగాకవిస్తృత ప్రాంతాలలో విరోధక చర్యలు తీసుకొనేందుకు అనవసరమయ్యే వ్యయము, కృషి కూడా తగ్గుతుందన్నారు.

డాల్ఫిన్స్‌నోస్ కొండపై అందమైన పట్టణాన్ని నెలకొల్పవచ్చునని, దీనిని కొండ కేంద్రంగానే గాక వినోద కేంద్రంగాకూడా అభివృద్ధి చేయవచ్చునని ఆమె సూచించారు.

ఈ ప్రారంభోత్సవ సభకు ఉప ముఖ్యమంత్రి శ్రీ టి. వి. నరసింగరావు అధ్యక్షత వహించారు. మానవుడు చంద్రునిపై అడుగు పెట్టగలిగినప్పటికి, తీవ్ర వీరత్వం స్పష్టించి వందలకొద్దీ విలువచేసే ఆస్తి, సంబంధాలు, ప్రాణాలకు నష్టం వాటిల్లజేసే తుపానులు, వరదలు గురించి మనం సకాలంలో హెచ్చరిక చేయలేకపోవడం విచారకరమని శ్రీ నరసింగరావు మాట్లాడుతూ అన్నారు. 600 మైళ్ళ పొడవుగల తీరం కలిగి, తరచు తుపానుకు గురౌతున్న ఆంధ్రప్రదేశ్‌కు ఈ రాడార్ కేంద్రం ఒక వర ప్రసాదమని ఆయన అభివర్ణించారు.

ఈ రాడార్ కేంద్రం తుపాను ప్రమాదాన్ని గురించి హెచ్చరించడానికి కోస్తా జిల్లాలేగాక, తీర ప్రాంతమంతటా విమాన, నౌకాయానానికి కూడా సహాయపడుతుందని ఆయన చెప్పారు.

ఇటువంటివే మరో ఏడు రాడార్లు నెలకొల్పబడనున్నాయని, వాటిలో ఐదు తూర్పు తీరం వెంట - మచిలీపట్నం, పుదుచ్చేరి, నాగపట్నం, భువనేశ్వర్, కలకత్తా - పశ్చిమ తీరాన రెండు - గోవా, బొంబాయిలలో నెలకొల్పబడతాయని ఆయన వెల్లడించారు.

భారతదేశంలోని తీర మార్గం వెంట ఈ రాడార్ స్థావరాలు వలన, ప్రకృతి వైపరీత్యాలనుండి విలువైన రక్షణ ఏర్పడగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

అంతకు ముందు వాతావరణ పరిశీలన కేంద్రాల డైరెక్టర్ జనరల్ అతిథులకు స్వాగతం చెబుతూ, తీరానికి 400 కిలోమీటర్లలోని తుపానును ఈ రాడార్ గుర్తించి 24 గంటల ముందుగా హెచ్చరిక చేయగలదన్నారు.

వాతావరణ పరిశీలన కేంద్రాల డిప్యూటీ డైరెక్టర్ జనరల్ కుమారి ఎ. మణి సందేశాలు చదివారు.

ఆంధ్ర యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ రామానాథం కూడా మాట్లాడారు.

ప్రాంతీయ వాతావరణ కేంద్రం (మద్రాసు) డైరెక్టర్ డాక్టర్ ఎన్. ఎం.

(మిగతా 5 వ పేజీలో)



డాల్ఫిన్స్ నోస్‌పై అమర్చిన రాడార్ యంత్రం

టైప్‌రైటింగ్ పరీక్షా ఫలితాలు

6, 2 పేజీల్లో

నిరక్షరాస్యత నిర్మూలన పథకం

— తెలంగాణా ప్రాంతంలో

హైదరాబాద్, మే 23

ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంతంలో నిరక్షరాస్యత నిర్మూలన కార్యక్రమాన్ని అమలు చేసేందుకు సన్నాహక కమిటీ ఏర్పడింది.

15 మంది సభ్యులు గల ఈ సన్నాహక కమిటీకి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ రామాడ సత్యనారాయణ నాయకత్వం వహిస్తారు.

ఈ విషయం నేడు కలకత్తా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ శ్రీ ఎస్. ఎన్. సేన్ వెల్లడించారు. ఆయన నిరక్షరాస్యత నిర్మూలన జాతీయకమిటీ అధ్యక్షులు.

ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు కేంద్ర బృంద నగరాలతో పాటు తెలంగాణా ప్రాంతంలో 10 కేంద్రాలు తెరవాలని ప్రతిపాదించబడిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం అమలు జరిపిన యూనివర్సిటీల్లో ఉస్మానియా మూడవదని, కలకత్తా, బీహార్ విశ్వవిద్యాలయాలు ఇంతకు ముందే విటిని అమలు చేశాయనీ ఆయన తెలిపారు.

ఈ సంవత్సరం సెప్టెంబరు 26 వ తేదీన ప్రముఖ విద్యావేత్త, సాంఘిక సంస్కర్త పండిత ఈశ్వరచంద్ర విద్యాసాగర్ 150 వ జయంత్యుత్సవం జరుపబడుతుంది.

ఈ సంవత్సరాన్ని 'విద్యాసాగర్ విద్యా సంవత్సరం'గా పాటించాలని కేంద్ర ప్రభుత్వం కోరింది. ఇందుకు సంబంధించి 11 సూత్రాల కార్యక్రమం సూచించబడింది. ఇందులో దేశం మొత్తం మీద 15 ప్రజా అక్షరాస్య, స్త్రీ విద్యా కేంద్రాలు తెరవటం ఒక భాగం. వచ్చే 4 సంవత్సరాల్లో ఇలువంటి 15 కేంద్రాలను తెరవాలని కూడా నిర్ణయించబడిందని శ్రీ సేన్ తెలిపారు.

వ్యవసాయ సంపద పన్ను ప్రకటనకు 3 నెలల వ్యవధి

న్యూఢిల్లీ, మే 24

వ్యవసాయ సంపద పన్ను వివరాలను స్వచ్ఛందంగా ప్రకటించేందుకు ప్రభుత్వం మరో మూడు మాసాలు 1970-71 జూన్ 30 నుండి సెప్టెంబరు 30 వరకు వ్యవధి యిచ్చింది.

వ్యవసాయ భూములు, దానికి సంబంధించిన ఆస్తుల, 1970 ఏప్రిల్ 1 నుండి 1957 సంవత్సరపు పన్ను చట్టం పరిధిలోనికి తెచ్చాయి. సంవత్సరపన్ను చెల్లించవలసిన వ్యక్తులు, అవిభక్త హిందూకుటుంబాలు 1970-71 జూన్ 30 నాటికి తమ సంపదపన్నువివరాలను ప్రకటించవలసివుంది.

వ్యవసాయదారులు, తదితరులు ఆస్తులు విక్రయించిన వారిచేత విలువ గట్టించడానికి వీలుగా యీ వ్యవధి యివ్వబడింది.

ఉప ఎన్నికలో సిండికేట్ అభ్యర్థి గెలుపు

నాగర్‌కోయిల్, మే 24

తమిళనాడులో కోలాచల్ జనసంఘ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో సిండికేట్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ పొయ్యా గెలుపొందినట్లు నేడు ప్రకటించారు.

సిండికేట్ అభ్యర్థి, తన సమీప అభ్యర్థి (ఇండిపెండెంటు) 28 34 2 ఓట్ల మెజారిటీతో ఓడించారు.

ఇండిపెండెంట్ అభ్యర్థిని కాంగ్రెస్, కమ్యూనిస్టుపార్టీలు బలపరచాయి.

ఓట్ల వివరాలు:

మొత్తం ఓట్లు	97,254
పోలైన ఓట్లు	50,619
శ్రీ ఎ. పొయ్యా (సిండికేటు)	34 732
శ్రీ ఎ రాజి (ఇండిపెండెంటు)	8 383
శ్రీ టి స్టాన్లివిలోస్ (స్వతంత్ర)	6,035
శ్రీ యస్. ప్రాన్సిస్ (ఇండిపెండెంటు)	864
చెల్లని ఓట్లు	499

హైదరాబాద్ అభివృద్ధి పథకం

హైదరాబాద్, మే 24

హైదరాబాద్ నగర అభివృద్ధికి రు. 55 కోట్లతో పట్టణాభివృద్ధి ప్రణాళిక సంపుటం ఒక బృహత్పథకాన్ని రూపొందించింది.

జంటనగరాలలో నిషేధాజ్ఞలు పొడిగింపు

హైదరాబాద్, మే 24

హైదరాబాద్, సికింద్రాబాదులలో ప్రస్తుతం 144 వ సెక్షన్ క్రింద అమలులో వున్న నిషేధాజ్ఞలను రేపు ఉదయం నుండి మరో వారం రోజులపాటు పొడిగిస్తూ పోలీసు కమిషనర్ ఒక ప్రకటన చేశారు.

శ్రీ రామచంద్రారెడ్డి జీపుపై క్రాకర్

వరంగల్లు, మే 24

ఆంధ్రప్రదేశ్ జనసంఘ్ నాయకులు శ్రీ దూకల రామచంద్రారెడ్డి ప్రయాణంచేస్తున్న జీపుపై మహబూబాబాద్ వద్ద మొన్నటివరో క్రాకరను విసిరినట్లు నేడిక్కడికి అందిన సమాచారం వల్ల తెలుస్తున్నది.

ఉష్ణోగ్రత

విజయవాడ, మే, 24

విజయవాడలో ఈ రోజు మధ్యాహ్నం 3-30 గంటలకు రికార్డయిన అత్యధిక ఉష్ణోగ్రత 104.0° ఫారన్‌హీట్ వుంది.

బీహారు ఎం.ఎల్.ఏ ఎన్నిక కొట్టివేత

పాట్నా, మే 24

బీహారు రాష్ట్రంలో, అర్రా జనసంఘ నియోజకవర్గం నుంచి ఈ మధ్య జరిగిన ఉప ఎన్నికలో నెగ్గిన యస్. యస్. పి. అభ్యర్థి ఎన్నికను నేడు పాట్నా హైకోర్టు రద్దు చేసింది.

ప్రణాళికా ఖర్చుకు నిధుల సమీకరణ

ప్రణాళిక తుది ముసాయిదా సూచనలు

న్యూఢిల్లీ, మే 24

నాల్గవ ప్రణాళికా కాలంలో ఖర్చుకు అవసరమైన 3198 కోట్ల రూపాయల మేరకు అదనపు నిధులను సమకూర్చుకొనేందుకు నాల్గవ పంచవర్ష ప్రణాళిక తుదిముసాయిదా 9 అంశాలుగల పథకాన్ని సూచించింది.

ప్రణాళికా పత్రం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు 1038 కోట్ల రూపాయల మేరకు అదనపు నిధులు సమకూర్చుగలవని తమ సంసిద్ధత తెలిపాయి. మిగిలిన 2100 కోట్ల రూపాయలను కేంద్రం సమకూర్చాల్సి ఉంటుంది.

అదనపు నిధుల సమీకరణ ధ్యేయం సాధించేందుకుగాను ప్రణాళిక పత్రం కొన్ని ప్రత్యేక మార్గాలు సూచించింది అవి:

1. రాష్ట్ర విద్యుత్ బోర్డుల ఆదాయాన్ని 11 శాతం పెంచేందుకు రేట్లు మార్పుట.

2. ఇరిగేషన్ ప్రాజెక్టు, బహుళ ప్రయోజన సాధకాలైన ప్రాజెక్టులపై విశదీకరణ కమిటీ సిఫార్సులు అమలు పరచటం. (ఈ ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వాలు 1968-69 నాటి 78 కోట్ల రూపాయల నష్టాన్ని పొందాయి,

3. పారిశ్రామిక, వాణిజ్యసంస్థల ఆదాయాన్ని 15 శాతం పెంచటం.

4. వ్యవసాయ నిర్మాణము. ఇరిగేషన్ భవనాలు. గ్రామీణ విద్యుదీకరణ, గృహ నిర్మాణం, మంచినీటి సదుపాయాలు తదితర పథకాలను గ్రామీణ వనరులను గ్రామాల లోపలుండే డబ్బును వినియోగించేటట్లు చేయటం.

5. వ్యవసాయాదాయం పన్ను అమలులో వున్న రాష్ట్రాలలో ఆ పన్నును అభివృద్ధి పరచటం, అమలు లేనిచోట ఆ పన్ను విధానాన్ని ప్రవేశపెట్టడం. అన్నిరాష్ట్రాలలోను ఆ పన్ను ఒకే విధంగా ఉండేటట్లు, వ్యవసాయేతర ఆదాయాలపై కేంద్రం విధించే పన్నుతోకూడా సమానంగా ఉండేట్లు చూడటం అలా కాకపోతే ప్రత్యామ్నాయంగా భూమి నుండి వచ్చే ఆదాయం, ఉన్న భూమిలో, ఏ పంటలు పండుతాయి అన్న అంశాలను దృష్టిలో పెట్టుకొని నిర్ధారణ విధించడం.

6. అమ్మకపు పన్ను అన్ని రాష్ట్రాలలో సమానంగా ఉండేటట్లు ఒక పద్ధతి కొన్ని రాష్ట్రాలు తక్కువగా ఉన్నట్టయితే ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవటం

7. సంపద పన్ను దేశమంతటా అమలు జరపటం. ప్రస్తుతంఉన్న రేటును పెంచటం.

8. అభివృద్ధి అవుతున్న కేంద్రాల చుట్టు ప్రక్కల ప్రాంతాల స్థలాల ఖరీదులపై పన్నులువేసి ఆకర్షితంగా ఆస్థలాలయజమానులకు వచ్చే ఆదాయంలో ఎక్కువ భాగం పన్ను రూపంలో వసూలు చేయటం.

9. ప్రోత్సాహక పథకాలు అవి ఆశించిన మేరకు సత్ఫలితాలను ఇవ్వకపోయినట్లయితే వాటిని ఉపసంహరించుకోవటం ద్వారా వనరులను మిగుల్చుకోవటం.

జూన్ 23 న శాసన మండలి ఎన్నికలు

న్యూఢిల్లీ, మే 24

ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో 1970 జూన్, జూలై నాటికల్లా ఖాళీ అయ్యే 26 స్థానాలకు జూన్ 23 వ తేదీన ఎన్నికలు జరుగుతాయి.

నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ మే. 30. స్క్రూటినీ జూన్ 1 వ తేదీన, ఉపసంహరణలు జూన్ 3వ తేదీన జరుగుతాయి.

ఎదురుపాడులో సోదరుల హత్య

కర్నూల్, మే 24

నందికొట్కూరు తాలూకా ఎదురుపాడు గ్రామానికి చెందిన త్రియుకులు శ్రీ వై. రామ సుబ్బారెడ్డి. హుస్సేన్ రెడ్డిలను శుక్రవారం రాత్రి హత్య చేసినట్లు నేడిక్కడికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది. వారిద్దరూ అన్నదమ్ములు.

ఒకగోడ నిర్మాణంపై పొరుగువారికి, వీరికి మధ్య తలెత్తిన అభిప్రాయ భేదాలే ఈ హత్యలకు కారణమని తెలుస్తున్నది.

పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ పత్రాలు నిన్న దాఖలు చేయవలసి వున్నప్పటికి, హత్యల మూలంగా ఏర్పడిన భయోత్పాతంవల్ల ఎవ్వరూ నామినేషన్ పత్రాలు దాఖలు చేయలేదు.

కర్నూల్ జిల్లాలో 81 పంచాయతీలకు ఏకగ్రీవ ఎన్నికలు

కర్నూలు, మే 24

కర్నూలు జిల్లాలోని 781 పంచాయతీలలో ఇంతవరకు 81 పంచాయతీలకు పోటీ లేకుండా ఎన్నికలు జరిగాయి.

నామినేషన్ పత్రాలు దాఖలు చేయటానికి నిన్న ఆఖరోజు. పాణ్యం పంచాయతీలో 16 సీట్లకు 200 నామినేషన్ పత్రాలు దాఖలు చేయబడ్డాయి.

ఆర్. యస్. పి. కేంద్ర కార్యవర్గ సమావేశం

కేరళ ప్రభుత్వంలో చేరాలని రాష్ట్ర కమిటి నిర్ణయం

తిరువనంతపురం మే 24

రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ త్రిదిబ్ చౌదరి అధ్యక్షతన నేడిక్కడ సమావేశమైంది. సమావేశం 5 రోజులపాటు జరుగుతుంది

కార్యవర్గం కేరళ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల రాజకీయ పరిస్థితిని, పార్టీ నిర్మాణ వ్యవహారాలను చర్చిస్తుందని కేరళ రాష్ట్ర కార్యదర్శి శ్రీ బేబీజాన్ తెలుపుతారు.

రాష్ట్రకమిటి గత రాత్రి ఇక్కడ సమావేశమైంది. అచ్యుతమీనన్ మంత్రివర్గంలో చేరటానికి అనుమతించ వలసిందిగా కేంద్ర కార్యవర్గాన్ని కోరాలని రాష్ట్రకమిటి నిర్ణయించింది అలా చేయకపోతే మంత్రి వర్గానికి మద్దతు యిచ్చే యోచన పరిస్థితి కొనసాగించటానికి అనుమతి యివ్వాలని కోరాలని నిర్ణయించింది.

సమన్వయ కమిటీలో ఏ. యస్. పి. ని చేర్చుకోవడాన్ని బలపరచాలని కార్యవర్గాన్ని కోరాలని రాష్ట్ర కమిటి నిర్ణయించింది.

యుగోస్లావియాకు 3500 భారత్ రైల్వేవాగన్లు

న్యూఢిల్లీ, మే 24

ఈనెల ఆఖరులో, భారత్ ప్రభుత్వ రైల్వే వాగన్ల సంస్థ 3500 రైల్వేవాగన్లను యుగోస్లావియాకు అమ్మవచ్చునని తెలుస్తున్నది.

వ్యాగన్ల ధర, తదితర వివరాలు తెలిపే ఒక ఒప్పందం పత్రం త్వరలోనే బెల్గ్రేడ్‌కు పంపబడుతుంది.

ఈ వాణిజ్య ఒప్పందం మేరకు భారత్‌కు రు. 35 కోట్ల ఆదాయం లభిస్తుందని రైల్ కార్పొరేషన్ అధికారులు తెలియ చేశారు.

భావసారూప్యతగల పార్టీలతో ఎన్నికలపొత్తు: కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ బహుగుణ ప్రకటన

లక్నో, మే 23

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో, భావసారూప్యతగల పార్టీలతో తమ పార్టీ ఎన్నికల పొత్తు కుదుర్చుకుంటుందని కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. యన్. బహుగుణ నేడిక్కడ ఒక ఇంటర్వ్యూలో సంభాషిస్తూ వెల్లడి చేశారు.

ఈమధ్య జరిగిన వివిధ ఉప ఎన్నికల్లో తమ ప్రత్యర్థులకంటే, తమ పార్టీయే కాస్త ఎక్కువ బలం పుంజుకున్నట్టు వెల్లడి అయిందని శ్రీబహుగుణ పేర్కొన్నారు.

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తమపార్టీ బలం ఇంకొంచెం ఎక్కువకావచ్చునని కూడా ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.

అస్సాం రాష్ట్రంలో సిండికేట్, జనసంఘ్ పార్టీలకు ఏ మాత్రం బలంలేదనీలేదని, పి. యస్. పి. స్థితి మాత్రం కాస్త మెరుగ్గా ఉన్నట్లు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ బహుగుణ చెప్పారు.

వచ్చే పశ్చిమ బెంగాల్ రాష్ట్రం విషయం ప్రస్తావిస్తూ, బనీరత్ పార్లమెంటు ఉప ఎన్నికలో తమ పార్టీకి బలం పూర్తి వలదు

(మిగతా 5 వ పేజీలో)

పాకిస్తాన్‌తో చర్చలకై శ్రీ చటర్జి విజ్ఞప్తి

—అల్పసంఖ్యాకవర్గాలవారి సమస్యపై

కలకత్తా, మే 24

పాకిస్తాన్‌లో నివసిస్తున్న అల్పసంఖ్యాక వర్గాల ప్రజల ధన, ప్రాణాలకు భద్రత కల్పించేందుకు, తిరిగి మామూలు పరిస్థితులు నెలకొనేందుకు వీలుగా పాకిస్తాన్‌తో ఉన్నత స్థాయిలో చర్చలు జరపటానికి చొరవ తీసుకోవలసిందిగా ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీకి పార్లమెంటు సభ్యులు శ్రీ యన్. సి. ఛటర్జీ విజ్ఞప్తి చేశారు.

పశ్చిమ బెంగాల్‌లో పునరావాస కార్యక్రమాలను అమలుజరపటంలో జరిగిన పురోగతిని సమీక్షించే నిమిత్తం కేంద్ర ప్రభుత్వం నియమించిన ఉన్నతాధికార కమిటీకి శ్రీ చటర్జీ అధ్యక్షులు. ఆయన ప్రధానికి ఒకలేఖ వ్రాస్తూ పశ్చిమ బెంగాల్, త్రిపుర, అస్సాం రాష్ట్రాలకు తూర్పు పాకిస్తాన్‌నుండి అల్పసంఖ్యాక వర్గాల ప్రజల వలస రావటం కొనసాగటంవల్ల ఆందోళనను వెల్లడించారు.

అల్పసంఖ్యాక వర్గాల వారు పాకిస్తాన్ నుండి తరలి వచ్చి తరచ దేశంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకుంటూ వుండటాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం గమనిస్తూ మిన్నకుండా వుండటం ఆందోళన కరంగా వుందని పేర్కొన్నారు. దేశ జనాభాలో గణనీయమైన సంఖ్యను వదిలివేసుకొని, స్థిరాస్తులను తమ స్వాధీనంలోనే వుంచుకోవటం వల్ల తమకే ప్రయోజనమని పాకిస్తాన్ భావిస్తున్నదని ఆయన తెలిపారు

1958 నెహ్రూ - లియాఖత్ ఒప్పందం కాగితంమీదమాత్రమే వుందని పేర్కొన్నారు.

కాందిశీకులకు పునరావాసం కల్పించేందుకు అండమాన్ దీవులలో యుద్ధ ప్రాతిపదికపై అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టటానికి. తగినంత భూమిని కేటాయించటానికి. రాష్ట్రంచేత అంగీకరింపచేయటానికి వ్యక్తిగత చొరవ తీసుకోవలసిందిగా ప్రధానిని కోరారు

కాంతిశీకులలో అధిక భాగం వ్యవసాయదారు లైనప్పటికీ, వారికి తగినంత భూమిని కేటాయించటం సాధ్యపడదన్నారు.

అందుచేత వారికి ఉపాధికల్పించేందుకు తగిన పథకాలను ప్రభుత్వం చేపట్టాలన్నారు.

ఈ సంవత్సరం జనవరి నుండి ఇంతవరకు 45,000 మంది కాందిశీకులు భారత దేశానికి వచ్చారు. ప్రతిరోజూ 500 మంది కాందిశీకులు బెంగాల్ వస్తున్నారు.

గోవిందమీనన్ అంత్యక్రియలు

న్యూఢిల్లీ, మే 24

నిన్న మృతిచెందిన కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ పనంపల్లి గోవిందమీనన్‌కు ఈ రోజు ఉదయం ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు ఇక్కడ జరిగాయి.

గోవిందమీనన్ కుమారుడు శ్రీ కె. కృష్ణన్ చితికి నిప్పంటించారు. శ్రీ కృష్ణన్ యీ రోజు ఉదయమే తిరువనంతపురం నుండి న్యూఢిల్లీ వచ్చారు.

శ్రీ మీనన్ ఆప్తబంధువులతో బాటు ఉపరాష్ట్రపతి శ్రీ జి. యస్. పాఠక్, ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ కేంద్ర మంత్రి వర్గ సభ్యులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, లోక్ సభాస్పీకరు శ్రీ ధిల్లాన్ ఢిల్లీ మేయరు శ్రీ హన్సరాజాగుప్తా, విదేశ రాయబారులు అంత్యక్రియలకుహాజరయ్యారు.

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి దేశ పర్యటనలో వుండటంతో ఆయన తరపున రాష్ట్రపతి డిప్యూటీ మిలిటరీకార్యదర్శి కల్నల్ యం. యల్. భాటియా హాజరయ్యారు.

కేరళ హిందూ సాంప్రదాయ ప్రకారం పండిట్ గణపతిరావు ఆచార్య అంత్యక్రియలను జరిపించారు.

న్యాయశాఖ మంత్రి ఆప్తబంధువైన శ్రీ పి. డి. మీనన్ ఆయనకు సహాయంచేశారు.

చితిఆటింకల పూర్వం మూడు శరములను పేల్చారు. మిలటరీ బ్యాండ్ వారం విదారకమైన చరమ గీతాన్ని పాడారు.

దహనసమయం తరవున మీనన్ శరీరంపై పువ్వుగుచ్చాలు వుంచారు. ఢిల్లీ మేయరు, పెక్కుమంది పువ్వుగుచ్చాలు వుంచారు.

శ్రీ మీనన్ అంతిమయాత్ర ఉదయం 9 గంటలకు 10 నిముషాలకు ప్రారంభమైంది. అంతకుముందే ప్రధాని, ఉప హాజరయ్యారు.

టైప్ రైటింగ్ పరీక్షాఫలితాలు

(6 వ పేజీ తరువాయి)

73 75 88

శ్రీకాకుళం: 116 21 23 25 29 45 94 95 213 14 18 19 20 34 47 305 08 17 21 55 69 74 77 19794.

విజయనగరం: 388 94 405 07 09 48 49 50 51 53 54 83 85 86 90 91 505 09 20 43 51 64 87 91 96 625 29 67 68 69 70 71 72 81 86 99 700 01 02 03 07 09 10 32 34 35 45 46 50 62 67 77 81 805 06 07 10 11 12 14 15 22 47 48 50 56 57 58 72 73 74 77 80 93 19301 04

అనకాపల్లి: 901 20 37 39 43 61 1038 40 50 53 64 66 80 84 86 93 100 15 79 81

విశాఖపట్నం 1208 09 10 11 12 15 16 17 18 19 20 22 23 27 42 69 70 71 72 73 74 85 87 88 89 92 97 303 20 22 28 31 32 423 25 40 42 57 62 71 72 73 74 75 76 78 99 511 12 13 15 16 17 19 34 35 36 67 68 80 87 92 93 617 18 19 20 21 26 50 60 61 62 63 65 69 70 75 77 79 80 81 82 83 90 92 93 716 17 20 21 22 23 24 25 26 28 30 31 32 34 35 37 38 40 41 42 43 44 45 46 47 48 50 51 53 54 60 61 63 64 65 66 67 913 15 21 50 53 54 57 60 61 62 63 64 65 81

2020 22 25 52 55 56 58 65 69 91 2 93 116 17 13 26 27 28 29 2 35 36 39 40 43 44 54 55 66 67 68 70 71 95 96 99 200 02 25 28 29 30 31 34 71 303 10808 09 11 12.

సామర్లకోట: 2327 2332

కాకినాడ: 2405 15 16 43 46 48 95 555 90 92 94 600 01 02 08 10 12 13 15 17 25 52 53 55 59 76 77 88 90 731 32 33 35 41 65 78 83 84 85 98 99 829 35 36 83 84 86 92 94 920 61 63 64

3054 64 79 84 98 101 51 89 213 25 19816 17 19 22 40 హెచ్.

అమలాపురం: 3240 63 86 89 90 336 50 58 60 63 79 80 90 424 29 34 38 43 55 65 69 70 90 92 501 09 17 19 20 44 49 76 87 646 53ఎ 19841.

రామచంద్రాపురం: 3678 79 88 90 95 97 700 48 54 59 60 61 82 83 84 85 94 95 815 16 46 48 51 52 53 54 60 70 71 76 78 80 89 90 901 10 16 20 24 33 52 59 61 69 73 80 86 87 88 89 91 99 4025 27 34 36 38 39 40.

రాజమండ్రి: 4054 63 66 79 89 90 129 31 39 41 48 60 61 66 67 70 234 25 33 35 39 312 18 52 54 72 76 87 413 18 46 59 61 66 67 68 540 41 606 11 13 18 33 34 38 50 63 82 731 42 56 59 71 74 75 81 805

తణుకు: 4353 58 59 61 62 68 69 71 74 934 40 42 43 44 45 47 69 71.

ఏలూరు: 5027 35 36 57 60 61 64 82 97 99 100 01 08 13 31 34 45 93 96 200 12 13 19 76 79 80 82 89 98 800 20 47 48 55 58 59 60 64 80 82 84 85 99 402 03 04 05 07 40 43 44 46 51 82 83 89.

భీమవరం: 5521 24 31 39 58 69 70 78 81 82 83 86 89 617 18 21 25 26 28 30 31 58 60 64 65 88 89 90 92 98 710 26 27 47 48 50 58 59 60 63 74 75 76 97 802 03 09 13 14 15 16 17 19 821 29 31 32 40 57 58 67 72 82 83 84 87 89 90 91 94 97

పాలకొల్లు: 5912 15 27 30 34 35 76 78 87 89 92 642 47 49 54 73 95 104 05 06 08 25

తాడేపల్లిగూడెం: 6145 62 78 216 21 61 87 91 92 321 23 24 31 39 61.

తణుకు: 6362 74 75 76 77 87 90 94 400 01 12 13 14 15 21 29 30 31 46 50 54 72 84 93 501 06 16 17 40 43 49 88 93 610 11 12 15 16 18 33 34 44.

నరసాపూర్: 6650 51 61 71 85 94 97 99 715 17 29 36 38 41 47 55 63 74 75 77 78 87 88 93 92 94 95 96 803 04 05 17.

మచిలీపట్నం: 6843 49 52 60 69 70 918 25 32 69 70 72 73 7028 30 35 36 44 52 55 56 58 889 81 83 130 31 34 35 48 49 51 57 223 24 25 28 30 52 64 65 66 84 301 57 59 62 405 13 18 23 24 27 29 34 67 69 71 72 78 80 81 83 84 87 88 94 95 513 15 17 20 21 22 23 48 49 53

విజయవాడ: 7571 72 604 13 14 16 17 18 33 34 65 68 84 90 92 703 04 06 07 10 13 49 50 56 57 67 69 99 805 12 51 84 97 99 901 02 52 53 54 56 67 83 84 85 88 89 91 8025 43 74 75 83 84 85 89 90 117 18 19 20 25 40 52 91 93 200 01 02 03 19 33 36 37 83 84 85 339 40 41 42 43 49 50 70 78 402 03 21 22 23 24 26 28 29 30 31 45 70 78 79 80 81 83 85 87 91 93 94 500 01 02 18 19 20 21 22 35 45 53 58 64 66 68 69 70 72 73 74 75 77 79 80 85 86 92 96 601 20 22 23 63 68 70 75 76 97 98 99 700 14 16 18 23 42 47 49 50 51 52 54 66 74 92 802 06 13 14 56 58 77 87 95 916 19 25 34 40 41 42 61 68 73 80 9012 26 27 42 43 44 45 48 57 77 81

గుడివాడ: 8098 102 08 22 28 61 62 67 202 15 34 35 38 41 44 51 55 57 59 61 64 65 66 93 301 10 11 13 14

ఉయ్యూరు: 8316 17 19 23 27 30 50 57 59 61 63 75 76 402 04 05 06 15 19 27 39 40 41.

గుంటూరు: 9442 77 88 519 26 37 43 45 47 80 86 88 92 93 94 629 45 46 53 71 72 75 76 96 99 700 01 24 25 26 27 31 73 77 78 805 06 20 21 25 59 89 93 95 99 08 904 31 32 34 46 47

10001 03 15 17 33 37 76 81 82 84 104 08 37 49 58 73 82 83 86 87 89 208 43 51 92 96 323 26 27 63 80 88 89 94 95 419 50 51 53 65 71 83 90 95 513 14 16 44 48

దాచట్ల: 10611 26 27 28 31 టు 36 40 42 45 46 51 56 59 62 63 85 715 టు 13 23 27 31 33 34 37 39 43 49 50 61 63 74 75 76 73

తెనాలి: 10787 91 94 95 96 803 07 54 56 64 69 73 75 83 901 26 27 29 30 31 33 34 36 37 39 40 41 43 44 65 70 71 72 95

11020 21 25 26 44 49 50 51 52 55 72 74 76 77 80 107 36 41 49 53 58 59 83 85 87 90 209 30 33 53 54 55 61 62 63 301 03 22 24 40 42 44 47 48 49 63 74 80 81 83 84 402 05 06 31 43 44 75 77 81 88 89 90 93 520 24 34 45 78 79 88 89 91 93 94 612 13 43 52 56 59 60 63 64 66 67 69 70 73 77 92 736 55.

నరసరావుపేట: 11790 93 831 59 76 78 914 26 47 50 51 64 66 1200 03 10 23 37 39 40 67 74 78 95 105 03 08 12 18 24 41 49.

ఒంగోలు: 12179 81 207 25 26 27 28 32 36 63 64 69 76 77 83 85 91 309 13 14 29 30 33 34 77 403.

చీరాల: 12422 25 28 31 36 37 62 63 67 70 83 88 91 97 501 02 03 04 15 17 26 28 30 35 37 39 40 41 42 65 66 67 69 70 83 605 06 09 10 21 22 23 27 30 31 32 45 43 49 51 52 78 82 84 88 89 90 91

రేపల్లె: 12703 04 09 10 11 34 35 37 43 79 85 86 87 801 03 05 06 08.

పొన్నూరు: 12870 83 85 86 88 89 90 905 07 15 16 29 30 62 64 66 74.

నెల్లూరు: 12992 13029 30 33 65 80 82 83 85 106 18 21 22 24 29 33 31 36 53 54 56 59 60 62 78 206 15 16 18 19 20 21 23 32 33 34 37 42 47 49 50 51 53 80 81 82 306 32 33 38 51 60 82 84 85 87 402 04 14 16 17 63 502 04 05 17 21.

కర్నూలు: 13538 81 88 89 92 94 95 97 628 39 41 42 43 47 67 69 98 99 700 13.ఎ 23 24 34 40 41 44 85 86 816 35 36 51 61 62 64 66 68 మరియు 13853.

నంద్యాల: 13915 27 50 67 14012 45 47.

ఆదోని: 14051 53 59 79 96 107 54 61 62 64 65 200 01 17.

అనంతపూర్: 14233 57 67 310 23 43 50 54 67 413 16 17 33 53 56 59

పెనుకొండ: 14522 25 27 31 59 61 62 65 68 69 71 74 89 93 96 97 98 99.

కడప: 14613 20 41 42 45 86 714 40 55 71 83 96 804 05 17 18 21 22 31 32.

ప్రొద్దుటూరు: 14925 56

చిత్తూరు: 14971 87 83 91 93 15009 13 34 42 50 63 65 68 98 103 15 25 26 27 28 36

తిరుపతి: 15130 86 91 208 39 45 61 76 నుండి 79 89 337 47 48 49 74 76 463 82 507

మదనపల్లి: 15538 44 67 601 03

హైదరాబాద్: 15678 834 35 50 55 90 94 95 97 904 13 50

16009 12 36 38 41 93 132 50 210 22 91 342 44 45 403 04 06 37 67 99 503 14 69 70 73 74 601 నుండి 04 09 10 730 72 82 84 85 833 40 904 09 41 54 55 92

17004 96 124 26 27 43 57 60 79 80 81 83 89 237 56 57 75 318 19 80 82 455 73 91 505 07 40 61 626 700 23 24 25 26 49 83 49 68 96 829 30 67 68 70 73 75 81 86 87 88 941 18000

19857 83 88 91 95 97 901 15 16 30 33 55 60 19627 ఆగస్టు నుండి డిసెంబరు 1969 వరకు

సికింద్రాబాద్: 18054 61 68 105 50 250 311 13 14 84 85 88 406 34 50 510 604 67

19973 76 77

పరంగల్లు: 18307 11 31 941 89 19029 32 38 989

నిజామాబాద్: 19073 116 50 63 75.

కరీంనగర్: 19226 42 43 46 74 87 83 332 33 34 35 36 40 41 73 75 870

వనపర్తి: 19395 865 68 C

మహబూబ్‌నగర్: 19313 429 38 68 70 87 88 98 876.

నల్గొండ: 19381 86 89 879 22117 ఆగస్టు నవంబర్ - డిసెంబర్ 1969

ఖమ్మం: 19608 28 29 45.

కొత్తగూడెం: 19713 40.

తెలుగు టైప్‌రైటింగ్ హయ్యర్ గ్రేడ్

ప్రథమ శ్రేణి

ఎవరూలేరు.

ద్వితీయ శ్రేణి

కాకినాడ: 2868 78 88 95 97 931

భీమవరం: 5832 67 68 69 70 874 76 77.

పాలకొల్లు: 5983 6012 13 14 110 11 30.

మచిలీపట్నం: 6865 959 60 7087 88 89 90 91.

విజయవాడ: 7740 53 54 7610 8223 9050.

గుంటూరు: 9578 79 630 31 33 34 10390.

ఆదోని: 14054 మాత్రమే.

అనంతపూర్: 14396 మాత్రమే.

హైదరాబాద్: 17897 98 99.

పాలకొల్లు: 6023 మాత్రమే

సెకండ్‌క్లాస్:

కాకినాడ: 2864 65 19640-ఎ 40-బి 40-సి 40-డి.

భీమవరం: 5855 87 804 07 33 34 35.

పాలకొల్లు: 60 23 26 27 38.

మచిలీపట్నం: 6974 79 80 81 84 85 7002 18 70.

విజయవాడ: 7634 38 39 49 9040

గుడివాడ: 9152 75 84 85 86

గుంటూరు: 9553 56 72 73 74 76 637 10455 56 57 58 521

చీరాల: 12479 98

అనంతపూర్: 14369 మాత్రమే

హైదరాబాదు 17891 92 93 96

తెలుగు టైప్‌రైటింగ్ హయ్యర్ గ్రేడ్

ప్రథమ శ్రేణి

ఎవరూలేరు.

ద్వితీయ శ్రేణి

కాకినాడ: 2868 78 88 95 97 931

భీమవరం: 5832 67 68 69 70 874 76 77.

పాలకొల్లు: 5983 6012 13 14 110 11 30.

మచిలీపట్నం: 6865 959 60 7087 88 89 90 91.

విజయవాడ: 7740 53 54 7610 8223 9050.

గుంటూరు: 9578 79 630 31 33 34 10390.

ఆదోని: 14054 మాత్రమే.

అనంతపూర్: 14396 మాత్రమే.

హైదరాబాద్: 17897 98 99.

చైనా చొచ్చి భూటాన్ సరిహద్దు అతిక్రమణ

దిల్లీ, మే 23

తమ భూభాగంలోకి చొరబడినందుకు భూటాన్ మరొకసారి చైనాను నిరసన తెలియచేసింది.

మే 20 వ తేదీన చుంబీ లోయవద్ద చైనా సైనికులు భూటాన్ భూభాగంలో ప్రవేశించారు. న్యూఢిల్లీలోని చైనా రాయబార కార్యాలయంలో నిరసనను తెలియచేయవలసిందిగా భూటాన్ భారతదేశాన్ని కోరినట్లు తెలుస్తున్నది.

మే 2 వ తేదీన తమ భూభాగంలోకి చైనా సైనికులు ప్రవేశించినందుకు భూటాన్ యింతకుముందు ఒకసారి నిరసనను తెలియచేసింది.

ఈ నెలలో మూడవసారి 12 చైనా దళాలు భూటాన్ సరిహద్దును అతిక్రమించాయని భూటాన్ రాజు నెడిక్కడ తెలియజేశారు.

చైనా సైనికులు భూటాన్ సరిహద్దుదాటి 3/4 కిలోమీటర్ల దూరం మేరకు లోనికి చొచ్చుకుని వచ్చారని పత్రికా గోష్ఠిలో తెలియ చేశారు. భూటాన్ భూభాగంలో ప్రవేశించటం జరిగిందని భూటాన్ దళాలు తెలియచేసిన తరువాత చైనా దళాలు ఉపసంహరించుకున్నాయని రాజు అన్నారు.

1907 నుండి భూటాన్ భూభాగంలో చైనా దళాలు ప్రవేశించటం యిదే ప్రథమమని రాజు అన్నారు.

ఈ కారణ్య కలకత్తాలో పోలీసు కాల్పులు

కలకత్తా, మే 24

ఈ కారణ్య కలకత్తాలోని ఛిగ్‌మీర్‌రోడ్, హాకీ టాలాలోనూ, సమీపాన గల పోలీసు గస్తీకేంద్రంపై బాంబులతో, ఆసిడ్ బల్బులతో దాడిచేసిన అల్లరిమూకలను చెదరగొట్టే నిమిత్తం పోలీసులు నేడు 7 రౌండ్లు కాల్పులు జరిపారు. కాల్పులకు ముందు దాదాపు వాయువును ప్రయోగించారు. పోలీసుల జీపుపై అల్లరిమూకలు దాడి జరిపాయని పోలీసులు తెలియజేశారు.

ఈ సందర్భంగా 7 గురిని పోలీసులు అరెస్టుచేశారు. అరెస్టయిన వారివద్దనుండి ఒక బాంబును స్వాధీనం చేసుకున్నారు.

1969 లో 12 శాతం ఖనిజ ఎగుమతులు

న్యూఢిల్లీ, మే 24

1969 లో భారత దేశ మొత్తం ఎగుమతుల విలువలో 12 శాతం ఖనిజాలున్నవి.

ఇది సుమారు 10 కోట్ల రూపాయలు ఉంటుందని. నాగపూర్ ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ తయారు చేసిన సమీక్ష తెలిపింది.

1969 లో మొత్తం భారత ఖనిజ ఎగుమతుల్లో 52 శాతం ముఖ్య ఖనిజాలున్నాయి. సుమారు రు. 8 80 ట్లకో విలువగల 150 లక్షల టన్నులు ఎగుమతి చేయబడ్డాయి.

మొత్తం ఎగుమతుల్లో, సుమారు రు. 116 మిలియన్ల విలువగల 12 లక్షల టన్నులు (7 శాతం) ముడి మాంగనీసు ఎగుమతి చేయబడింది.

కేంద్ర మంత్రివర్గంలో ఖాళీలు

న్యూఢిల్లీ, మే 23

న్యాయశాఖమంత్రి గోవిందమీనన్ మరణించటంవల్ల న్యాయ శాఖకు, ఉక్కుశాఖకు తగిన వ్యక్తులు లభించటం ప్రధానికి ఒక సమస్యగా తయారైంది.

న్యాయవిషయాల్లో కొత్తగా అనుభవమున్న క్యాబినెట్ మంత్రిని తాత్కాలికంగా న్యాయ శాఖను చూడవలసిందిగా ప్రధానికోరేయూహన లున్నాయి.

కాంగ్రెస్ చీలిక సమయంలో ముగ్గురు క్యాబినెట్ మంత్రులు శ్రీయుతులు దాక్టరు రామ్‌సుభాగ్‌సింగ్, పునాచా, జైశుక్లాల్‌హాథీ రాజీనామా చేసిన విషయం పాఠకులకు విదితమే. ఇందులో రెండు శాఖలను శ్రీయుతులు డి. సంజీవయ్య, జి. ఎల్. నందాకు అప్పగించటం జరిగింది. శ్రీపునాచా రాజీనామా చేయటంవల్ల ఏర్పడిన ఖాళీ యింకా పూరించలేదు.

ఇవేకాక నలుగురు స్టేట్ మంత్రులస్థానాలు కూడా ఖర్తీచేయవలసి వుంది. ఇవి శ్రీయుతులు గురుపాదస్వామి, పరిమళ ఘోష్‌ను తొలగించటం వల్లనూ, డాక్టరు చంద్రశేఖర్, శ్రీమతి పుల్‌రేణుగుహ పార్లమెంటు సభ్యత్వం గడువు ముగియటం వల్లనూ ఏర్పడ్డాయి.

ముగ్గురు డిప్యూటీ మంత్రులను కూడా విషయిబంధనలపై వుంది.

ఈ ఖాళీలు శ్రీయుతులు ముత్యాలరావు, జగన్నాథ మహాడియాలను తొలగించటం వల్లనూ, శ్రీమతి జహనారాజైపాల్ సింగ్ రాజ్యసభ సభ్యత్వం ముగిసిపోవటంవల్ల ఏర్పడ్డాయి.

ఈ ఖాళీలను నిమ్లా జూన్ 12 లో జరిగే ఎ. బి. సి. సి. సమావేశంకన్నా ముందుగా భర్తీచేసే సూచనలు ఏమీ కనబడటం లేదు.

రిజర్వు బ్యాంకు మేనేజరు ఘెరావ్

హైదరాబాద్, మే 23

నేటి మధ్యాహ్నం రిజర్వు బ్యాంకు స్థానిక మేనేజరును సిబ్బంది 2 గంటలపాటు ఘెరావ్ చేసింది.

ఈ విషయం సిబ్బంది యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఏ. కృష్ణారెడ్డి పత్రికల వారికి తెలియజేశారు.

ఘెరావ్ చేసిన సుమారు వందమంది ఉద్యోగులు అన్నిద్వారాలూ బంద్ చేస్తూ, మేనేజర్‌ను చుట్టుముట్టారు. వారి డిమాండ్లు తప్పకుండా పరిశీలించబడతాయని హామీపొందిన తర్వాతగాని వారక్కడనుండి కదల్లేదు.

సిబ్బందికి క్వార్టర్లు యివ్వాలనీ, సబ్సిడీ ఉన్న క్యాంటీన్, ఆఫీసును ఎయిర్ కూలింగ్ చేయాలనీ వారు డిమాండ్ చేశారు.

కొత్తగూడెం బొగ్గుగని కార్మికుల ధర్నా

కొత్తగూడెం, మే 23

రామవరం రీజినల్ కమిషనర్స్ ఆఫీసర్ కార్యాలయం ముందు మే 26 నుండి నిరవధిక ధర్నాను ప్రారంభించ గలమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, ధనబాద్‌లోని బొగ్గుగని కార్మికుల ప్రావిడెంట్‌ఫండ్ కమిషనర్‌కు తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ బొగ్గుగనుల ప్రావిడెంట్ ఫండు వదకానికి సంబంధించి ఒక ప్రత్యేక విధాన లేనిసందర్భంలో ధనబాద్ కమిషనర్ అడ్వాన్సులను మంజూరు చేయటంలో అన్ని నిబంధనలను, సూత్రాలను ఉల్లంఘిస్తున్నారు. అందువలనే మేము ఈ ధర్నాను ప్రారంభిస్తున్నాము.

తెలంగాణా ప్రాంతంలో ఇళ్ళకు పట్టాలు లేవు. ప్రాంతీయ కమిషనర్ కావాలని పట్టాలను చూసమంటున్నారు. దీనివలన కమిషనర్ కార్యాలయ ఉద్యోగులలో అవినీతి పెరిగింది. లంచం యిచ్చినవారికే బొగ్గుగనుల ప్రావిడెంట్ ఫండ్‌నుండి తిరిగి స్వాధీనమిచ్చుటకు వీలులేని దురాశా లభిస్తున్నాయి.

దీనివలన వివరీతమైన పరిణామాలుఏర్పడ్డాయి. ఈ పరిస్థితులను నివారించుటకుప్రాంతీయ కమిషనర్ ఎలాంటి చర్యలుతీసుకొనుటలేదు.

అడ్వాన్సుల కేసు సరిగా పరిష్కరించ బడేవరకు నిరవధిక ధర్నా కొనసాగుతుంది.

ధర్నా సందర్భంగా పోలీసులు అనవసరంగా జోక్యం చేసుకొన్న పక్షంలో తీవ్ర పరిస్థితి ఏర్పడగలదు. గనులలో పని పూర్తిగా స్తంభించగలదు.

ఈ విషయానికి సంబంధించిన అధికారులకు యిదే విధమైన నోటీసులు యివ్వటం జరిగింది.

జులూర్‌పహాడ్ పంచాయతీ ఎన్నికలు వాయిదా

కొత్తగూడెం, మే 23

కొత్తగూడెం జులూర్‌పహాడ్ పంచాయతీలో 7 సీట్లకు ఒక్క అభ్యర్థి కూడా పోటీ చేయక పోవటంతో ఎన్నికలు వాయిదా పడ్డాయి.

విన్న నామినేషన్ల ఆఖరు తేదీన వేసిన నామినేషన్‌లు చెల్లలేవు, త్వరలో కొత్త ఎన్నికల కార్యక్రమం ప్రకటింపబడుతుంది.

మాజీ సర్పంచ్‌కి గాయాలు

కొత్తగూడెం సమితి పద్దుగూడు గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ సి. లక్ష్మయ్యకు నేడు జరిగిన ఘర్షణలో తలకు బలమైన గాయాలు తగిలాయి.

ఇక్కడ కందిన సమాచారం ప్రకారం పోటీచేస్తున్న రెండు గ్రూపులకు మధ్య పెద్ద గలాటా జరిగింది. పరిణామంగా 3 గురికి గాయాలు తగిలాయి. శ్రీ లక్ష్మయ్యను హాస్పిటల్‌లో చేర్చారు.

కేంద్ర మంత్రివర్గంలో ఖాళీలు

న్యూఢిల్లీ, మే 23

న్యాయశాఖమంత్రి గోవిందమీనన్ మరణించటంవల్ల న్యాయ శాఖకు, ఉక్కుశాఖకు తగిన వ్యక్తులు లభించటం ప్రధానికి ఒక సమస్యగా తయారైంది.

న్యాయవిషయాల్లో కొత్తగా అనుభవమున్న క్యాబినెట్ మంత్రిని తాత్కాలికంగా న్యాయ శాఖను చూడవలసిందిగా ప్రధానికోరేయూహనలున్నాయి.

కాంగ్రెస్ చీలిక సమయంలో ముగ్గురు క్యాబినెట్ మంత్రులు శ్రీయుతులు దాక్టరు రామ్‌సుభాగ్‌సింగ్, పునాచా, జైశుక్లాల్‌హాథీ రాజీనామా చేసిన విషయం పాఠకులకు విదితమే. ఇందులో రెండు శాఖలను శ్రీయుతులు డి. సంజీవయ్య, జి. ఎల్. నందాకు అప్పగించటం జరిగింది. శ్రీపునాచా రాజీనామా చేయటంవల్ల ఏర్పడిన ఖాళీ యింకా పూరించలేదు.

ఇవేకాక నలుగురు స్టేట్ మంత్రులస్థానాలు కూడా ఖర్తీచేయవలసి వుంది. ఇవి శ్రీయుతులు గురుపాదస్వామి, పరిమళ ఘోష్‌ను తొలగించటం వల్లనూ, డాక్టరు చంద్రశేఖర్, శ్రీమతి పుల్‌రేణుగుహ పార్లమెంటు సభ్యత్వం గడువు ముగియటం వల్లనూ ఏర్పడ్డాయి.

ముగ్గురు డిప్యూటీ మంత్రులను కూడా విషయిబంధనలపై వుంది.

ఈ ఖాళీలు శ్రీయుతులు ముత్యాలరావు, జగన్నాథ మహాడియాలను తొలగించటం వల్లనూ, శ్రీమతి జహనారాజైపాల్ సింగ్ రాజ్యసభ సభ్యత్వం ముగిసిపోవటంవల్ల ఏర్పడ్డాయి.

ఈ ఖాళీలను నిమ్లా జూన్ 12 లో జరిగే ఎ. బి. సి. సి. సమావేశంకన్నా ముందుగా భర్తీచేసే సూచనలు ఏమీ కనబడటం లేదు.

ప్రెస్ ఎంప్లాయీస్ యూనియన్ గుర్తింపు

హైదరాబాద్, మే 23

ఏ. బి. టి. యు. సి. కి అనుబంధింపబడిన ఆంధ్రప్రదేశ్ ప్రెస్ ఎంప్లాయీస్ యూనియన్‌ను మెజారిటీ యూనియన్‌గా రాష్ట్ర కార్మిక శాఖ ప్రకటించింది. సభ్యత్వాన్ని పరిశీలించిన పిదప పైవిధంగా ప్రకటించింది.

సంజీవరెడ్డి ముఠాకు సంబంధించిన బి. ఎన్. టి. యు. సి. యూనియన్, మెజారిటీ యూనియన్ సభ్యత్వాన్ని సవాల్ చేసింది.

ఏ. బి. టి. యు. సి. యూనియన్‌ను గుర్తించి వలసిందిగా మేనేజ్‌మెంటును కార్మిక శాఖ కోరింది. ఈ యూనియన్‌కు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా డా॥ రాజ్ బహదూర్ గౌడ్, వి వీరాస్వామిలు వుంటున్నారు. 1963 లో యూనియన్ ఏర్పడిన దగ్గరనుండి ఆంధ్రప్రదేశ్ ప్రెస్ ఎంప్లాయీస్ యూనియన్ గుర్తింపబడిన యూనియన్‌గా వుంటున్నది.

బండారుగూడెం పంచాయతీకి ఏకగ్రీవ ఎన్నికలు

విజయవాడ, మే 23

కృష్ణాజిల్లా, గన్నవరంతాలూకా, బండారుగూడెం గ్రామ పంచాయతీకి ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి.

దాదాపు 3000 మంది జనాభాగల ఈగ్రామ పంచాయతీకిగాను 9 సీట్లకు 9 మంది అభ్యర్థులు మాత్రమే ఎన్నిక కావలసి వున్నది.

గ్రామంలో ఐక్యతను సాధించినందువలన 9 మంది మాత్రమే నామినేషన్లు దాఖలు చేయటంతో ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినట్లు యింది. నామినేషన్లను స్క్రూటినీ చేశారు. పరిశీలనను అధికారయంత్రంగా రద్దు నాతపత్రకటిస్తారు.

నామినేషన్లు దాఖలుచేసిన వారందరు కమ్యూనిస్టుపార్టీ సానుభూతిపరులు.

కరువుబాధితుల ఆకలియాత్ర

కలకత్తా, మే 24

పూరూలియా జిల్లాలోని వేలాదిమంది కరువు బాధితులు నేడు రాష్ట్రపతి ఉత్తరగేటువద్ద బ్రహ్మాండమయిన ప్రదర్శన జరిపారు.

ఆ ప్రాంతంలోని కరువుపరిస్థితి పట్ల పరిష్కారానికి 50 మంది మరణించారని గవర్నర్ ధావన్‌కు వారు సమర్పించిన మెమొరాండంలో తెలిపారు.

పురూలియాజిల్లా కరువు ప్రాంతంగా ప్రకటించాలనీ, మందినీటి సరఫరాకు కొత్త నూతులు త్రవ్వాలనీ, అన్ని బ్లాకుల్లో గంజి కేంద్రాలు, చౌక దుకాణాలు తెరవాలనీ, రైతులకు పశువులు కొనేందుకు అప్పులు మంజూరు చేయాలనీ వారడిమాండ్ చేశారు.

పురూలియా, బంకురా జిల్లాల్లోని పరిస్థితిని పర్యించేందుకు శ్రీ ధావన్ మే 27 న ఒక పార్లమెంటరీ బృందాన్ని కలుసుకుంటాడు.

కోటిపల్లి బస్సుల సమ్మె

(విశాలాంధ్ర విలేకరి)

రాజమండ్రి, మే 24

కోటిపల్లి బస్సు స్టాండుకు చెందిన బస్సులన్నీ నేడు నిలిపివేశారు. అన్ని బస్సులు డ్రైవర్లు, కండక్టర్లు సమ్మెజరుపుకున్నారు.

తాపేశ్వరంలో ఒక టూస్వామి ఒక బస్ డ్రైవర్‌ను కొట్టాడు. శ్రీ ఏగుళ్ళ తాతారావు అనే ఈ టూస్వామి నల్లేరుకు చెందినవారని తెలుస్తున్నది.

ఈ ప్రాంతంలో ఇటీవల టూస్వాములు ఇతరులు బస్ కండక్టర్లు, డ్రైవర్లపై ఈ విధంగా దౌర్జన్యాలు జరపడం, కొట్టడం తిట్టడం చేస్తున్నారని తెలియ వచ్చింది. కోనసీమలైన్ బస్సులు తప్ప మిగిలిన బస్సులన్నీ ఆగిపోయాయి.

ప్రాజెక్టర్ కార్యక్రమాల దిగుమతి

మద్రాసు, మే 24

దేశంలోని 7000 సినిమా థియేటర్లలో వున్న కార్బన్ కొరతను తీర్చేందుకు, ఎక్షణమే 30 లక్షల జతల ప్రొజెక్టర్ కార్బన్లను దిగుమతి చేసుకొనడం జరుగుతుందని శ్రీ వి. యల్. శ్రీనివాసన్ నేడిక్కడ చెప్పారు.

ప్రధాన ప్రెడ్ కార్పొరేషన్ జనాన్, అమెరికాల నుండి ఈ కార్బన్లను దిగుమతి చేసుకుంటుందని శ్రీ శ్రీనివాసన్ పి.టి.ఐ. విలేకరితో చెప్పారు.

దేశంలోని అన్ని సినిమా థియేటర్లకు సంవత్సరానికి 105 లక్షల కార్బన్లు అవసరంకాగా, ప్రస్తుతం మన దేశంలో 65 లక్షల కార్బన్లు మాత్రమే ఉత్పత్తి అవుతున్నాయని ఆయన చెప్పారు.

కార్బన్లను వెంటనే దిగుమతి చేయడానికి ప్రభుత్వం తీసుకొన్న శీఘ్రచర్యల శ్రీనివాసన్ తమ కృతజ్ఞతలు తెలియ చేశారు.

ఐ.ఎల్.ఓ. మహాసభకు భారత ప్రతినిధి వర్గం

న్యూఢిల్లీ, మే 23

జెనీవాలో జూన్ 3 నుండి 25 వరకు జరుగనున్న 54 వ అంతర్జాతీయ కార్మిక మహాసభలో పాల్గొనే భారత ప్రతినిధి వర్గానికి కేంద్ర కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్య నాయకత్వం వహిస్తారు. ప్రతినిధి వర్గంలో 13 మంది సభ్యులుంటారు.

కేంద్ర కార్మిక పునరావాసశాఖ స్టేట్ మంత్రి శ్రీ భగవత్‌ఝాఆజాద్, తమిళనాడు కార్మికమంత్రి శ్రీ వేణుగోపాల్ ప్రభుత్వ ప్రతినిధులు.

ప్రతినిధివర్గంలో అధికారులతోపాటు యజమానుల ప్రతినిధులు ముగ్గురు, కార్మిక ప్రతినిధులు ముగ్గురు వుంటారు.

బర్మాకు భారత్ వాణిజ్య ప్రతినిధి వర్గం

కలకత్తా, మే 24

బర్మాతో ఒక కొత్త వాణిజ్య ఒప్పందం జరుపుకొనడానికి, భారత్ నుండి నలుగురు సభ్యులు గల ప్రతినిధి వర్గం నేడొకటి రంగూన్‌కు బయలు దేరింది.

విదేశ వాణిజ్య మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ యస్. వెంకటేశన్ ఈ ప్రతినిధివర్గం అధ్యక్షులుగా వ్యవహరిస్తారు.

అమలాపురం విద్యుత్ ఉద్యోగుల సమ్మె

(విశాలాంధ్ర విలేకరి)

అమలాపురం, మే 23

అమలాపురం ప్రాంతి విద్యుదుద్యోగ సంఘ ఉద్యోగులు నేటినుండి సమ్మె ప్రారంభించారు. అమలాపురం ప్రాంతి కార్యదర్శి శ్రీ జి. మల్లన్న, యూనియన్‌లో ఉత్సాహంతుడైన కార్యకర్త శ్రీ వి. కృష్ణమూర్తిలను విద్యుత్ బోర్డు సస్పెండ్ చేసినందుకు నిరసనగా వారిని తిరిగి ఉద్యోగాలలో చేర్చుకోవాలని డిమాండ్ చేస్తూ సమ్మె జరుగుతున్నది. ప్రజల సానుభూతి ఉద్యోగులపట్ల ఉన్నది. వసూలింపు పద్ధతివల్ల ఉద్యోగులు భయపడటంలేదు. పైగా మరింత ఉత్సాహంతో వారు ఆందోళనలో పాల్గొంటున్నారు.

అంతర్జాతీయ మహాసభకు సిహనౌక్ తిరస్కృతి

టోక్యో, మే 24

ఇండో చైనాసమస్యపై కొత్తగా ఏర్పడిన అంతర్జాతీయ మహాసభ జరుపటానికి కాంబోడియా ప్రధాన ప్రభుత్వ అధినేత నరోడమ్ సిహనౌక్ తిరస్కరించారు.

జపాన్‌లోని ప్రముఖ వార్తిక 'యోమియూరి'లో ప్రకటింపబడిన ఒక వ్యాసంలో పై విధంగా పేర్కొనబడింది.

ప్రఖ్యాత ఆస్ట్రేలియాజర్నలిస్టు లిస్లీఫైట్ బుర్చెట్‌తో సిహనౌక్ ఆ విధంగా చెప్పినట్లు ఆవారం ప్రత్యేక సంచికలో ప్రకటించబడిన ఆ వ్యాసం పేర్కొన్నది.

"అలాటి కొత్త అంతర్జాతీయ మహాసభ గురించి చెప్పటానికి ఏమీ లేదు. అని సిహనౌక్ చెప్పారని వ్యాసం తెలిపింది.

"మా దేశంలో ప్రశాంతతకు, మా దేశ స్వాతంత్ర్యాన్ని నాశనం చేసేందుకు అమెరికా ఇండోచైనాను వైమానికంచింది అని ఇండోచైనాలోని సంహారకాండ అంతే అక్కడ యింకా సమస్యలేదు. ఇండోచైనాపై అంతర్జాతీయ మహాసభ జరిపి చర్చించవలసిన అవసరం ఏవిధంగానూ లేదు అని సిహనౌక్ చెప్పారు.

సిహనౌక్ యిచ్చిన చైనా ప్రభుత్వం అమెరికా అత్యంత సౌకర్యవంతమైన అభిప్రాయాన్ని తన భవనంలో ఉంటున్నారని ఆ వ్యాసం ప్రచురించి బుర్చెట్ తెలిపాడు.

ప్రస్తుత ఫిరంకుశ ప్రభుత్వ అధినేత జనరల్ లాన్‌నాల్ తాను సృష్టించిన మహా భూతమేనని అయితే ఆ భూతంలో ఇప్పుడు అమెరికా విషపు నెత్తురు ప్రవహిస్తున్నదని సిహనౌక్ తనకు చెప్పినట్లు ఆ వ్యాసంలో వ్యాసకర్త పేర్కొన్నాడు.

ట్యునీషియా మాజీ ఆర్థిక మంత్రికి కఠిన జైలుశిక్ష

ట్యునీస్, మే 24

ట్యునీషియా మాజీ ఆర్థికమంత్రి అహమద్ బీన్‌సలాకు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించబడింది.

ట్యునీషియా ప్రస్తుత అధ్య

ఎ. ఐ. టి. యు. సి చీలికవల్ల నష్టం

మార్క్సిస్టుల చర్యలను ఖండిస్తూ భారత కమ్యూనిస్టుపార్టీ తీర్మానం

న్యూఢిల్లీ, మే 23

ఎ. ఐ. టి. యు. సి. ని మార్క్సిస్టుపార్టీ నాయకత్వం బుద్ధి పూర్వకంగాను, ఏకపక్షంగాను చీల్చటంవలన కార్మికవర్గ పోరాటపటిమతగ్గి, అది పెట్టుబడిదారీ వర్గానికే తోడ్పడుతుందని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రకటించింది.

అటువంటి చీలిక చాల ప్రమాదకరమైనదని కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి ఆమోదించిన తీర్మానంలో పేర్కొన్నారు. తీర్మాన వాచాన్ని యీలా జాతీయపత్రికలకు పంపించారు.

ఎ. ఐ. టి. యు. సి. ఐక్యతను కాపాడవలసిందిగా కమ్యూనిస్టు పార్టీ, మార్క్సిస్టు పార్టీకి హృదయ పూర్వకంగా విజ్ఞప్తి చేసింది.

తమ పార్టీ చెన్నుచేతలలో వుండే జేబు సంస్థలుగా ట్రేడ్ యూనియన్లను మార్చాలని మార్క్సిస్టులు ప్రయత్నించారని కమ్యూనిస్టు పార్టీ విమర్శించింది.

ట్రేడ్ యూనియన్ల ఐక్యతను గౌరవించేందుకు మార్క్సిస్టుపార్టీ సిద్ధంగా లేదని, బూర్జువావర్గ ప్రయోజనాలకు తోడ్పడే విధంగా ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు మార్క్సిస్టుపార్టీ తయారయిందని ఆ తీర్మానంలో పేర్కొన్నది.

ఎఐటియుసి వర్గ సంకర విధానాలను అవలంబిస్తున్నదని మార్క్సిస్టుపార్టీ చేసిన ఆరోపణలను త్రోసివేస్తూ, ఈ ఆరోపణలు కేవలం రాజకీయ దురుద్దేశంతో చేసినవని కమ్యూనిస్టుపార్టీ ప్రకటించింది. వర్గ పోరాట సిద్ధాంతంపట్ల కమ్యూనిస్టుపార్టీకి నమ్మకాన్ని పునరుద్ఘాటించింది.

